Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

98498 39560



# వజ్రభారతి

Dare to Write... Dare to fight

vajrabharathi@gmail.com

ఎడిటర్ : వమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 | సంచిక : 128 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: గురువారం 7 -5-2026 | పేజీలు : 8 | E-mail:vajrabharathi@gmail.com

## మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

- ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి
- కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్--2 సమగ్ర ప్రణాళికను

## రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
- పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం
- వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని




## దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

- శ్రీసిటీలో ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు, వాటిలో 50శాతం మహిళలకే వచ్చాయని వ్యాఖ్య
- 2028 నాటికి దేశంలోని 80శాతం ఏసీలు ఏపీలోనే తయారీ లక్ష్యమన్న మంత్రి
- యువత కోసం మే చివరిలో 'నైపుణ్యం' పేరుతో ఏఐ ఆధారిత స్కిల్ పోర్టల్
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి

2లో

# 'తమిళనాట' సస్పెన్స్ థ్రిల్లర్

- గంట గంటకూ మారిన రాజకీయ సమీకరణలు
- విజయ్‌కు సీఎం కుర్చీ దక్కకుండా ద్రవిడ పార్టీల అనూహ్య ఎత్తుగడ !
- బద్ధవ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు !!
- అంతా వట్టిమాటలే అంటూ కొట్టేసిన ప్రధాన పార్టీలు



చెన్నై: వందకు పైగా స్థానాల్లో గెలిచిన టీవీకే చీఫ్ విజయ్ మరో డజనుమంది ఎమ్మెల్యేల మద్దతుతో ఖచ్చితంగా సీఎం కుర్చీపై కూర్చుంటారని అంతా భావిస్తున్న వేళ తమిళనాట పెను సంచలనాల పర్వానికి తెరలేచింది. గంట గంటకూ ఊహించని మలుపులతో అధికార పీఠం చివరికి ఎవరి పరమవుతుందో ఎవరూ చెప్పలేని అనూహ్య పరిస్థితి ఏర్పడింది. కలలో కూడా ఊహించనట్లుగా బద్ధ వ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకేలు ఏకమైపోయి సీఎం కుర్చీని తన్నుకుపోతాయన్న వార్త ఇప్పుడు యావత్ తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. బయటి ఎమ్మెల్యేల మద్దతుతో ఎలాగోలా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయొచ్చని గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు ఊహించని పరిణామాలు ఒకదాని వెంట మరోటి వచ్చిపడి ఊపిరాడనివ్వట్లేవు. అధికారమే పరమావధిగా మీ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోబోతున్నాయా అన్న ప్రశ్నకు డీఎంకే, అన్నాడీఎంకేలు 'లేదు'అనే సమాధానిస్తున్నాయి. కానీ రహస్యంగా రెండు పార్టీల మధ్య విస్తతస్థాయిలో మంతనాలు జరుగుతున్నాయని తమిళనాడు మీడియాలో వార్తలు షికార్లుచేస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకే ఉమ్మడిగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామంటే గవర్నర్ అర్లేకర్ సరేనంటారా



## కేరళ సీఎం పదవిరేసులో ముగ్గురు!

- వీడీ సతీశన్‌కు అత్యధిక అవకాశాలు
- తాను సీఎం రేసులో ఉన్నానని ధీమాగా చెప్పిన రమేశ్ చెన్నితల
- అధిష్టానం మెప్పు పొందిన కేసీ వేణుగోపాల్‌కూ చాన్స్

2లో



## 9న బెంగాల్‌లో బీజేపీ తొలి సర్కారు

హాజరుకానున్న ప్రధాని మోదీ

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



వరంగల్,మే: రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు.

## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

- విధులకు ఏళ్లుగా గౌర్హాజరు
- 51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం
- క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్

2లో



## అధికారం దక్కలేదనే కేటీఆర్ ఆక్రోశం

- ప్రజలు అసహ్యించుకునేలా ఆయన వ్యాఖ్యలు
- రైతు పేరుతో రాజకీయ డ్రామా..బీఆర్ఎస్ అసలు రంగు బయటపడింది
- రైతు సంగ్రామ సదస్సు కాదు... బీఆర్ఎస్ ఆక్రోశ సభ: మంత్రి పొంగులేటి

# కేరళ సీఎం పదవిరేసులో ముగ్గురు!

(మొదటి పేజీ తరువాయి)

లెఫ్ట్ కూటమి పరిపాలనా కోటగోడలను బద్దలుకొడుతూ పదేళ్ల తర్వాత కేరళలో అధికారపీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎట్టకేలకు కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధంచేసుకుంది. అయితే రాష్ట్రపరిపాలనా రథాన్ని ముందుండి నడిపించే రథసారథి ఎవరనే చర్చ ఇప్పుడు మొదలైంది. గతంలో కేరళ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షనేతగా ఉండి సీఎం పినరయి విజయన్ ప్రభుత్వ వైఫల్యాలను విజయవంతంగా ఎండగట్టిన వీడీ సతీశన్‌కు సీఎం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఊహాగానాలు ఎక్కువయ్యాయి. దఅయితే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అగ్రనాయకుడు రాహుల్‌గాందీకి అత్యంత సన్నిహిత నేతగా మెలుగుతున్న కేసీ వేణుగోపాల్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే ఆస్కారముందని కాంగ్రెస్ శ్రేణుల్లో పెద్ద చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్ చెన్నితల సైతం సీఎం రేసులో ముందుకు దూసుకుపోతున్నారని కేరళ మీడియా కోడైకూస్తోంది. పార్టీ నేతలందర్నీ సమన్వయం చేసే సత్తా, పరిపాలనా అనుభవం, ఢిల్లీలో మాట నెగ్గించుకురాగల పరపతి ఉన్న నేతకే సీఎం పదవి దక్కే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురిలో ఎవరిని సీఎం పదవి వరిస్తుందనేది కేరళలో చర్చనీయాంశమైంది. ఈ ముగ్గురు కీలకనేతల గురించి క్లుప్తంగా..

# 9న బెంగాల్‌లో బీజేపీ తొలి సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ యవనికపై భారతీయ జనతా పార్టీ తన తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. మే 9న కోల్‌కతాలోని చారిత్రక 'బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్'వేదికగా, నవ శకానికి నాంది పలుకుతూ కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మే 9న ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. బెంగాల్ సాంస్కృతిక అస్తిత్వానికి నిదర్శనమైన రవీంద్రనాథ్ టాగోర్ జయంతి (మే 9 -- 25వ వైశాఖం) రోజు ప్రమాణ స్వీకారం జరగనుండటం విశేషం. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే సస్పెన్స్ ఇంకా వీడలేదు. సువేందు అధికారి పేరు ప్రధానంగా వినిపిస్తుండగా, సమిక భట్టాచార్య, సుకాంత మజుందార్, స్వపన్ దాస్‌గుప్తాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 'భూమిపుత్రుడి'కే పట్టాభిషేకం చేయాలన్నది బీజేపీ కేంద్ర నాయకత్వం ఆలోచనగా కనిపిస్తోంది. సుమారు 250 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన, కోల్‌కతా నడి'డ్డున ఉన్న 'రైటర్స్ బిల్డింగ్స్'తిరిగి రాష్ట్ర సచివాలయంగా రూపుదిద్దుకోనుంది. మమతా బెనర్జీ హయాంలో హూగ్లీ నది అవతలి ఒడ్డున నిర్మించిన 'నబన్నా'నుంచి పరిపాలన సాగగా, ఇప్పుడు అధికార పగ్గాలు చేపట్టిన బీజేపీ ప్రభుత్వం, తిరిగి పాత సచివాలయం నుంచే పాలన అందించాలని నిర్ణయించింది. రైటర్స్ బిల్డింగ్స్‌లో మరమ్మతులు పూర్తయ్యే వరకు, కొత్త ముఖ్యమంత్రి అసెంబ్లీ ఆవరణలోని 'అనెక్స్ బిల్డింగ్'నుంచి పాలనను నిర్వహించే అవకాశం ఉంది.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

అమరావతి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు.

# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ముఖ్యమంత్రి వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి కె. అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి అన్నారు.

# మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

రూపొందించి ఇప్పటికే డీపీఆర్‌ను సమర్పించినట్లు తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--2, ఫేజ్--3పై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫేజ్--2, ఫేజ్--3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతో మెట్రో ఫేజ్--1ను ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఫేజ్--2ను భారత ప్రభుత్వం -- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ -- భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్--3గా చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, హెచ్‌ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్వీఎస్ రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, అమిత్‌షాలను ఓడించారు. వాళ్లకు అక్కడ ఒక్క స్థానం మాత్రమే దక్కింది. అదీ వాళ్ల పనితీరు..'అంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు.

# దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

ఏపీని దేశంలోనే కీలక పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని, త్వరలోనే రాష్ట్రాన్ని 'భారతదేశపు కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ప్రముఖ ఏసీ తయారీ సంస్థ 'క్యారియర్' యూనిట్ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2028 నాటికి భారతదేశానికి అవసరమైన 80 శాతం ఎయిర్ కండిషనర్లను (ఏసీ) ఏపీలోనే తయారు చేసే స్థాయికి ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు.శ్రీసిటీ సాధించిన ప్రగతిని వివరిస్తూ... "సుమారు 8,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న శ్రీసిటీలో 31 దేశాలకు చెందిన 250 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇక్కడి నుంచి ఏటా 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. అందులో 50 శాతం ఉద్యోగాలు మహిళలకు దక్కడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తెలిపారు. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకు విభిన్న రంగాల్లో శ్రీసిటీ 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్'కు ప్రతీకగా నిలుస్తోందని, క్యారియర్ రాకతో ఈ ప్రగతి ప్రస్థానంలో మరో మైలురాయి చేరిందని ఆయన పేర్కొన్నారు. ఏపీని ఏసీ తయారీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంపై మాట్లాడుతూ.. "ఇప్పటికే 9 ప్రముఖ ఏసీ తయారీ కంపెనీలు, 30కి పైగా అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. ఈ ఎకోసిస్టమ్‌లో సుమారు రూ. 12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 2027 నాటికి దేశంలోని 60% ఏసీలను ఇక్కడే తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పుడు క్యారియర్ రాకతో 2028 నాటికి 80% లక్ష్యాన్ని చేరుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి క్లస్టర్ ఆధారిత వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు మంత్రి వివరించారు. "భవిష్యత్తు మొత్తం ఎకోసిస్టమ్స్, క్లస్టర్లదే. ఒక ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులు, పరికరాల నుంచి పూర్తిస్థాయి తయారీ వరకు ఒకేచోట ఉండేలా వర్టికల్ ఇంటిగ్రేషన్‌తో పాటు, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ వంటి అంశాలతో హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పైనా దృష్టి సారించాం" అని అన్నారు.

# 'తమిళనాట' సస్పెన్స్ థ్రిల్లర్

(మొదటి పేజీ తరువాయి)

లేదంటే అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీకే తొలి ప్రాధాన్యత ఇస్తానంటారా? అనే విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఇలాంటి సందిగ్ధావస్థలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు అనే అంశంపై స్పష్టత కోసం న్యాయ నిపుణులతో గవర్నర్ సమావేశమయ్యారు. న్యాయ నిపుణులను లోక్ భవన్‌కు పిలిపించి, సుదీర్ఘంగా చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాత్రి పదిన్నరగంటలదాకా ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది.

**ద్రవిడ పార్టీల మధ్య కుదరని సయోధ్య!**

విజయ్ పార్టీకి అధికారం దక్కకుండా చేయడమే లక్ష్యంగా ద్రవిడ పార్టీలు రహస్య చర్చలు జరిపాయని మీడియాలో వార్తలొచ్చాయి. డీఎంకే, అన్నాడీఎంకే ప్రతినిధుల బృందాలు లోతైన చర్చలు జరిపాయని తెలుస్తోంది. తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని అన్నాడీఎంకే ఆఫర్ చేయగా అందుకు డీఎంకే సమ్మతి తెలిపిందని, కానీ బయటి నుంచి మద్దతు ఇస్తామని డీఎంకే వెల్లడించినట్లు వార్తలొచ్చాయి. ప్రభుత్వంలో చేరితే ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధికి ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని అన్నాడీఎంకే ఆఫర్‌చేసినట్లు తెలుస్తోంది. అందుకే ససేమిరా ఒప్పుకోబోమని, తప్పదనుకుంటే ప్రతిపక్షంలోనే కూర్చుంటామని డీఎంకే తెగేసి చెప్పడంతో అర్ధంతరంగా చర్చలు ముగిశాయని వార్తలొచ్చాయి.

**118 మంది మద్దతుతో వస్తే చూస్తాం: గవర్నర్**

అంతకుముందు బుధవారం ఉదయం నుంచి తమిళనాట పలు నాటకీయ పరిణామాలు సంభవించాయి. మంగళవారం రాత్రే మీకు మద్దతిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లను జతచేసి టీవీకే చీఫ్ విజయ్ తన కీలక పార్టీ నేతలతో కలిసి బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిశారు. విజయ్ వెంట టీవీకే ముఖ్యనేతలు బస్సీ ఎన్ ఆనంద్, ఆధవ్ అర్జున, కేఏ సెంగొట్టయాన్, సీటీ నిర్మల్‌కుమార్ తదితరలు ఉన్నారు. టీవీకే పార్టీలో 108 మంది ఎమ్మెల్యేలున్నా విజయ్ రెండుచోట్ల గెలవడంతో ఆ సంఖ్య 107కు తగ్గింది. వీళ్లకు కాంగ్రెస్‌లోని ఐదుగురి పేర్లను జతచేసి మొత్తం 112 పేర్లజాబితాను గవర్నర్‌కు విజయ్ సమరి?పంచి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. అందుకు గవర్నర్ సమ్మతి తెలపలేదు. 118 మంది ఎమ్మెల్యేలతో స్పష్టమైన మెజార్టీ వచ్చాక తిరిగి తన వద్దకు రావాలని విజయ్‌కు గవర్నర్ సూచించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించారు. దీంతో నిరాశతో విజయ్ వెనుతిరిగారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించలేదన్న వార్త తెలీగానే అప్పటిదాకా ప్రమాణస్వీకారం కోసం స్టేడియంలో జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లు హఠాత్తుగా ఆగిపోయాయి. అయితే కాంగ్రెస్‌కుతోడుగా అన్నాడీఎంకే సైతం టీవీకేకు మద్దతు పలకనుందనే వార్త వెనువెంటనే చక్కర్లు కొట్టింది. దీనిని అన్నాడీఎంకే కొట్టిపారేసింది. "ఇది పూర్తిగా అబద్ధం. ఏ రకంగా చూసినా మేం విజయ్ పార్టీకి మద్దతు ఇవ్వబోం. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి ఆదేశానుసారమే మా 47 మంది ఎమ్మెల్యేలు నడుచుకుంటారు"అని పార్టీ డెప్యూటీ జనరల్ సెక్రటరీ కేపీ మునుస్వామి స్పష్టంచేశారు.

# అధికారం దక్కలేదనే కేటీఆర్ ఆక్రోశం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: భవిష్యత్‌లో కూడా అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ తీవ్ర నిరాశ, అసహనంలో తెలంగాణ ప్రజానీకం అసహ్యించుకునేలా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు రాజకీయ మైలేజీ కోసం మాటల దాడులకు దిగడం వారి నిస్సహాయతకు నిదర్శనమని మంత్రి విమర్శించారు. వరంగల్‌లో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రైతు సంక్షేమంపై చింత కాదు..పూర్తిగా రాజకీయ నిరాశ, ఆక్రోశానికి ప్రతిబింబమని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై, వారిపై ఈగ వాలనివ్వకుండా కాపాడుతూం అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం..బీఆర్ఎస్ అసలు రాజకీయ స్వరూపాన్ని బయటపెడుతోందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. వరంగల్‌లో నిర్వహించిన సభ రైతు సంగ్రామ సదస్సుగా చెప్పడం పూర్తిగా అసత్యమని, అది బీఆర్ఎస్ ఆక్రోశ సభ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఆ సమావేశానికి రైతులు రాలేదని కేవలం పార్టీ కార్యకర్తలే హాజరయ్యారని విమర్శించారు. రైతుల ప్రాణాలతో ఆటలాడినవారే ఇప్పుడు రైతు మిత్రులమంటూ మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంటల బీమా ఎత్తివేసి, వరదలు--వర్షాలతో నష్టపోయిన రైతులకు ఒక్క పైసా పరిహారం ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసి అప్పుల బారినుంచి బయటపడే అవకాశం లేకుండా చేసిందే బీఆర్ఎస్ అని మండిపడ్డారు. అందుకే రైతులే వారిని అధికారానికి దూరం చేశారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తోందన్నారు. పంట నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10 వేల చొప్పున సాయం అందిస్తున్నామని, నెలకు సగటున రూ.5,500 కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రెండేళ్లలోనే రైతుల కోసం లక్షా 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి, రైతు భరోసా, రుణమాఫీ, బీమా వంటి పథకాలతో రైతులకు నిజమైన అండగా నిలిచామని పేర్కొన్నారు. రైతు పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగిశాయని, తెలంగాణ రైతులు నిజాన్ని గుర్తించి తగిన సమాధానం ఇస్తారని మంత్రి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హామీలను నెరవేర్చిందన్నారు.



## పోడూరు మండలంలో సాగుతున్న జన గణన

పోడూరు. వజ్రభారతి ప్రతినిధి కొట్టి రామం. మే7. పోడూరు మండలంలో జన గణన. కార్యక్రమము ముమ్మరంగా సాగుతున్నట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. మే 1వ వ తేదీ నుండి 30వ తేదీ లోగా ఎన్యుమరేషన్ పూర్తి చేయవలసి ఉన్నదని 142 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లకు 102 మంది ఎన్యుమరేటర్స్ ను, 10 మంది రిజర్వ్ సిబ్బందిని 16 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తహసీల్దార్ తెలిపారు. సుమారుగా మొత్తం 16,611 ఇళ్లకు గాను ఇప్పటివరకు 2,178 ఇళ్ల ఎన్యూమరేషన్ పూర్తి అయ్యిందన్నారు. బుధవారం కొమ్ముచిక్కాల కవిటం గ్రామాలను సందర్శించి ఎన్యూమరేషన్ చేస్తున్న తీరును పరిశీలించినట్లు తహసీల్దార్ తెలిపారు.

## పరిశ్రమల యజమానులు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే దివ్య



**కోటనందూరు,మే 06, వజ్రభారతి:** పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని,ఇదే సమయంలో పరిశ్రమల యాజమాన్యాలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందేనని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. ఇదే లక్ష్య సాధనకు కట్టుబడి పని చేస్తున్నానని కోదాడ ప్రజాదర్బార్ సభలో ఆమె స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా,తొండంగి మండలం కోదాడ గ్రామంలో యనమల దివ్య నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభించింది.సీనియర్ నేత యనమల రాజేష్ పర్యవేక్షణలో కోదాడ,పాత కోదాడ,కొత్త కోదాడ గ్రామాలకు సంబందించి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన ప్రజాదర్బార్ ను నిర్వహించారు.ప్రజావినతులు స్వీకరించిన ఆమె విద్యుత్ ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో కొదాడ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దడాల విజయబాబు, బూర్తి సింహాచలం, బూర్తి కృష్ణ, దడాల అప్పలకొండ, బొత్తు మహేష్, బూర్తి అప్పారావు, నొక్కు వెంకటేష్, పులుగు రమణ, కొండ్ర పెదబాబు, బూర్తి చంటిబాబు, ముడికి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠనా శక్తిని పెంపొందించుకోవాలి



**పోడూరు. వజ్ర భారతి ప్రతినిధి కొట్టి రామం.మే 7.** విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి పాఠశాల విద్యతో పాటు గ్రంధాలయాన్ని సందర్శిస్తూ పఠనా శక్తిని పెంపొందించుకోవాలని ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఆఫీసర్ గరిమెళ్ల రాధాకృష్ణ అన్నారు. పోడూరు మండలం జిన్నూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవిజ్ఞాన శిబిరంలో బుధవారం అయన పాల్గొని విజ్ఞాన శిబిరం లో జరుగుతున్న కార్యక్రమాలను తిలకించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బూడి కృష్ణ విద్యార్థులకు విద్యార్థులకు పంచతంత్ర కథలు ఆసక్తికరం గా చెప్పారు. అనంతరం తాళాబత్తులవీరభద్ర కుమారి విద్యార్థులకు పనికిరాని సీసాలతో పేపర్లతో ఫ్లవర్ వాజ్ లు చెయ్యటం నేర్పించారు. అనంతరం బాల సంస్కార సెంటర్ నిర్వాహకురాలు బండారి వెంకటరమణ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు వేమన పద్యాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

## బంధనలు అనుసరించి ధాన్యం తోలాలి - ఏ.ఓ. రుచిత



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 6:** రైతులంతా పండించిన తమ వరి పంటను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్.ఎస్.కె ద్వారా మిల్లులకు తరలించాలని, జి.పి.ఎస్ వాహనాలపై మిల్లుకు తరలి వెళ్ళాక ట్రక్ షీట్ సిద్ధమవ్వటం, టార్గెట్ లు చూసుకుంటూ వరుసగా రైతులకు వారి ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందని తాళ్లపూడి మండల వ్యవసాయాధికారిని రుచిత తెలిపారు . తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఆర్.ఎస్.కె వద్ద డబ్బు లు జమ అవటం లేదన్న రైతుల ఆరోపణ కు ఆమె స్పందించారు. రైతులందరికీ డబ్బులు పడతాయని ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. రైతుల విషయం పై తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు సిద్దదుర్గారావు కూడా స్పందించి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల తో సంప్రదింపులు చేసినట్లు తెలిపారు.

## 7 న నునసారాళ్ళ కు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రాక !



**తుగ్గలి మే 06 (వజ్ర భారతి న్యూస్):** మండలం పరిధిలోనే నునసారాళ్ళ గ్రామానికి గురువారము మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ నునసారాళ్ళ గ్రామ పరిసప్రాంతాలలో రైతులు సాగుచేసిన మామిడి తోటలను పరిశీలించి, మామిడి రైతుల కష్టాలను తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు వారు తెలిపారు .ప్రస్తుతం మామిడి పంట దిగుబడి తక్కువ ఉన్నప్పటికీ, గిట్టుబాటు రేటు లేకపోవడంతో మామిడి రైతులు అనేక కష్టాలకు గురవుతుండడంతో వారి సమస్యలను తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు వారు తెలిపారు. కావున మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, మామిడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు

## వివాహ వేడుకలో రాజకీయ సందడి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ముదునూరి మురళీకృష్ణంరాజు



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 6 :** మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ నాయకుడు దొడ్డిపట్ల విజయకుమార్ కుమారుడు వినయ్ వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ వేడుకకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ప్రత్యేకంగా తరలివచ్చారు కళ్యాణ వేదికపై నూతన వధూవరులను అభినందిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు ఆయన వినయ కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు రాకతో వివాహ ప్రాంగణంలో ఒక్కసారిగా రాజకీయ సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు కోలా తాతబాబు తూపాటి బాబ్జి మద్రి సుబ్బారావు దొడ్డిపట్ల వినయ్ కుమార్ కుటుంబ సభ్యులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు రాజకీయ ప్రముఖుల కలయికతో వివాహ వేదిక కాస్త రాజకీయ కోలాహాలాన్ని తలపించింది మురళీకృష్ణరాజును కలిసేందుకు అభిమానులు కార్యకర్తలు ఆసక్తి చూపడంతో అన్నవరం పరిసరాలు జన సందోహంగా మారాయి

## తాళ్లపూడి మండల పోలీస్ ఆధ్వర్యంలో “యూత్ కనెక్ట్” కార్యక్రమం



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 6:** జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల ల అధికారులు “యూత్ కనెక్ట్” కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయటం లో భాగంగా తాళ్లపూడి మండలం, పోచవరం గ్రామం లో ఎస్సై తోట రామకృష్ణ తెలిపారు. ప్రతి రోజు యువత మరియు విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహిస్తూ, వారికి పలు సూచనలు చేస్తూన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు మరియు చట్ట పరమైన శిక్షలు,సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, బెట్టింగ్ వంటి నేరాల ప్రమాదాలు, రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యత, మహిళల భద్రతలపై చట్టాలు, మంచి విద్య, ఉపాధి అవకాశాల ప్రాముఖ్యత వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు . తాళ్లపూడి ఎస్సై తో పాటు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొవ్వాడ కాలవ వంతెనను పునర్నిర్మించాలి:ఎంపీ పురందేశ్వరికి విన్నపం




**తాళ్లపూడి, వజ్ర భారతి మే 6:** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట, తిరుగుడుమెట్ట, అటు గోపాలపురం మండలం వెంకటాయపాలెం మధ్య రైతుల రాకపోకలకు చారిత్రక నేపథ్యం ఉన్న కొవ్వాడ కాలవ వంతెన శిథిలావస్థకు చేరిన కారణంగా పునర్నిర్మాణం చేయాలని, దానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ రాజమండ్రి ఎంపీ డి.పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్లి, వినతిపత్రం అందించినట్లు యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు . పురాతన కాలంలో నిర్మించిన ఈ వంతెన పిల్లర్లు కొవ్వాడ కాల్వ వరద నీటి తాకిడికి దెబ్బతిన్నాయి. ఇటీవల పిల్లర్లు పాడై, రాకపోకలకు ఇబ్బందినకలిగింది. రానున్న వర్షాకాలంలో వంతెన మరింత దెబ్బతింటే రైతులు తమ ఉత్పత్తులను తరలించడానికి, రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడతారని విక్రమాదిత్య ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.వెంకటాయపాలెం, అన్నదేవరపేట గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి. కాగా వంతెన పరిస్థితి ఆందోళనకరం గా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది గా మారిందని, ఈ సమస్యపై ఎంపీ పురందేశ్వరి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అధికారుల తో మాట్లాడి వంతెన మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. పైడిమెట్ట ఎత్తి పోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి తో పాటు ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, గ్రామ ప్రముఖులు పసుపులేటి దత్తాత్రేయలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ తరగతుల్లో యోగ క్లాసులు

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 6:** తాళ్లపూడి శాఖ గ్రంధాలయం నందు గ్రంథ పాలకులు నరేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 2026 వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కార్యక్రమం రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీ సిహెచ్ ఆంజనేయులు, తాళ్లపూడి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎలుగుబంటి శ్రీనివాస్ రావు లు గ్రంథాలయం పట్ల ఆసక్తి మరియు ప్రయోజనాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ వివరించారు. మండల మానవత అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యం మరియు యోగ అనే కార్యక్రమం నిర్వహించి, మనిషి జీవించడానికి ఆరోగ్యం చాలా ముఖ్యం అన్నారు. ఆసుపత్రి కి వెళ్లకుండా యోగా తోటి సకల రోగాలను నయం చేసే శక్తి ఉందని, రోడ్డు పక్కన దొరికే జంక్ ఫుడ్ తిని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగాలోని ఆసనాలను విద్యార్థులతో వేయించి వాటి యొక్క ఉపయోగాలు ఫలితాలను తెలియజేశారు.

## 10వ తరగతి ఫలితాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రభంజనం.



**కోటనందూరు,మే 06, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, తుని లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 65 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 61 మంది విద్యార్థులు 94% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ప్రథమ స్థానంలో 44 మంది విద్యార్థులు, ద్వితీయ స్థానంలో 14 మంది విద్యార్థులు, తృతీయ స్థానంలో 3 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో వి విజయ్ 531, జే విన్సెంట్ 530, డీ కే కౌశిక్ 523, బి చైతన్య 518, ఆర్ రిషి వర్ధన్ 517, పి చరణ్ సాయి 502 మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయ బృందాన్ని, ఆ సంస్థ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్, సంస్థ అకాడమిక్ జాయింట్ సెక్రెటరీ రూపావతి, డి సి ఓ రాజకుమార్ లు అభినందించారు. ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించారు.

## లోకల్ మినీ ఆటో స్టాండ్ నూతన కమిటీ ఏకగ్రీవం



వెల్దుర్తి మే 6 (వజ్రభారతి) వెల్దుర్తి ఏఐటీయూసీ కార్యాలయం లో వెల్దుర్తి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఏసయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఏపీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి మధు పాల్గొన్నాడు.లోకల్ మినీ ఆటో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కే యేసయ్య, అధ్యక్షులుగా మధు, ప్రధానకార్యదర్శి ఎన్ కృష్ణ, ట్రెజరర్ బాలరాజు,సహాయ కార్యదర్శి మబ్బులు వీరితోపాటు కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులు కార్యక్రమాలలో అందరూ చురుకుగా పాల్గొని కార్మికులకు అండ దండగా ఉండాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరి సమస్యగా భావించి తీర్చవలసిందిగా కోరడమైనది. ఈకార్యక్ర మంలో పాల్గొన్నవారు కృష్ణ,సురేష్, రాఘవేంద్ర,సూరి,బలరాం మరియు లోకల్ మినీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.




## తాళ్లపూడి మండలంలో జోరు గా సాగుతున్న జనగణన

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 6:** జన గణన 2027 కార్యక్రమం తాళ్లపూడి మండలం లో వూపు అందుకుంది. 88 మంది ఎన్యూమరేటర్ లు 15 మంది పర్యవేక్షణలో రోజుకు 10 నుండి 15 గణన గృహాలను మదింపు చేస్తున్నారు. తాళ్లపూడి మండల ఛార్జ్ ఆఫీసర్ లక్ష్మీ లావణ్య, కుక్కునూరు గ్రామము లో జరిగే గణన ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, వారి వివరములు గోప్యముగా ఉంటాయని, ఆదార్, రేషన్ కార్డులు వంటి ఏ ఆదారాలు చూపవలసిన అవసరం లేదని తహసీల్దారు తెలిపారు.

## గొంది కొత్తపల్లి గ్రామంలో పర్యటించిన ముద్రగడ....

### ఈగల రాజబాబు కుటుంబాన్ని పరామర్శ



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 6 :** మండల పరిధిలోని, గొందికొత్తపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈగల రాజబాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు గొందికొత్తపల్లిలోని రాజబాబు నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి గిరిబాబు ధైర్యం చెప్పారు. పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజబాబు ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ఈ కష్టాన్ని తట్టుకునే శక్తిని ఆ దేవుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈగల అప్పారావు సర్పంచ్ ఈగల రవి ఈగల గంగ డాక్టర్ యడ్ల సత్యనారాయణ స్థానిక వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో రాజకీయ సందడి


### నూతన వధూవరులను ఆశీర్వదించిన ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 6 :** మండల పరిధిలోని పారిపాక గ్రామంలో వైయస్సార్ నాయకుడు సిద్దా రాంబాబు కుమారుడు వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ వేడుకకు ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ప్రత్యేకంగా తరలివచ్చారు కళ్యాణ వేదికపై నూతన వధూవరులను అభినందిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు ఆయన రాంబాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు రాకతో వివాహ ప్రాంగణంలో ఒక్కసారిగా రాజకీయ సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో పారుపాక సర్పంచ్ జయబాబు రాంబాబు కుటుంబ సభ్యులు వైయస్సార్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కోసిగి లో పెట్రోల్ తాగిన యువతి.

### హుటా హుట్టిన ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు.



**కోసిగి మే 06, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** తల్లి మందలించిందని యువతి పెట్రోల్ తాగిన ఘటన కర్నూలు జిల్లాలో జరిగింది. కోసిగి మండలానికి చెందిన ఓ యువతిని మంగళవారం తల్లి మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఆవేశంలో ఇంట్లో ఉన్న పెట్రోల్ తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆదోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించగా ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. ప్రమాదం నుంచి బయటపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.


# ఆధ్యాత్మిక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యనమల దంపతులు

**కోటనందూరు,మే 06,వజ్రభారతి:** సర్వమాన సౌభ్రాతృత్వం,తుని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు విజయలక్ష్మీ దంపతులు మరో ఆధ్యాత్మిక బృహత్తర కార్యానికి అంకురార్పణ చేశారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,తేటగుంట క్యాంప్ కార్యాలయం మరో ఆధ్యాత్మిక శిఖరంగా విరాజిల్ల నుంది. వేదపండితులు నిర్ణయించిన శుభమూహుర్తం ఈనెల 12వ తేదీఉదయం 9గంటల 14 నిమిషాలకు విష్ణుమూర్తి విగ్రహ వాయి ప్రతిష్టామహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈనేపధ్యంలో ఇవాళ సాయంత్రం ఆద్యాత్మిక తత్పరుడు యనమల నాగేశ్వరరావు చేతుల మీదుగా జరిగిన పందిరి రాట మహోత్సవం సందర్భంగా యనమల దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరంపందిరి



రాట వేసి విష్ణు మూర్తి వాయు విగ్రహాప్రతిష్టామ హోత్సవానికి అంకురార్పణ గావించారు. ఈనెల 12 వ తేదీన విష్ణుమూర్తి విగ్రహా వాయు ప్రతిష్ట అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ దివ్యమైన యాగాలు, వేదపఠనాలు జరగనున్నాయి.

## వివాహ వేడుకలో పాల్గొన వైసీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎం. మధుబాబు



**ఎమ్మిగనూరు మే 06, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక విశాల గార్డెన్ నందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బోయ సోమేష్ కుమారుడు రాజశేఖర్ వెడ్స్ జయంతి ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు యం.మధుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్, మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి, సోహెబ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రామాంజనేయు లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిడదవోలు పట్టణ అభివృద్ధి చేసింది మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడే



### వైసీపీ పట్టణఅధ్యక్షుడు కామిశెట్టి

**నిడదవోలు, వజ్రభారతి, మే :** నిడదవోలు పట్టణ వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న పట్టణ వైసిపి అధ్యక్షుడు కామిశెట్టి సత్యనారాయణ ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరములు గడుస్తున్న సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయలేదని గత వైసిపి ప్రభుత్వం లో ఇచ్చిన పెన్షన్లను కొన్నింటిని తొలగించి ఇప్పటివరకు కొత్త పెన్షన్లు గానీ ఇంటి స్థలాలను గాని పేద ప్రజలకు ఇవ్వలేదన్నారు అలాగే మహిళలకు 15 వేల హామీను ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. వీటన్నిటినీ ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. నిడదవోలు పట్టణంలోని ఐ లవ్ నిడదవోలు పార్కును గణపతి సెంటర్ నుండి గణేష్ చౌక్ వరకు మెయిన్ రోడ్డు సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం మాజీ శాసనసభ్యుడు శ్రీనివాస నాయుడు హయాంలోనే జరిగాయని అదేవిధంగా నిడదవోలు పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ ను వంద పడకల హాస్పిటల్ గా శాంక్షన్ చేయించి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినప్పటికీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను నిలుపుదల చేశారని గత వైసిపి ప్రభుత్వంలో 9 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించగా ప్రస్తుతం హాస్పటల్ రోజుకు 200 మంది ఓపి పేషెంట్లు వస్తున్నప్పటికీ ఐదు మంది డాక్టర్లు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ ను త్వరితగతిన నిర్మించాలన్నారు రాబోయే రోజుల్లో కూటమి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వైసిపి పోరాటం చేస్తుందన్న పట్టణ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యలగడ బాలరాజు కౌన్సిలర్లు ఆకుల ముకుందం పడాల శిరీష దాకే అనిల్ ఆలమూరు రాజా రాంబాబురెడ్డి కొత్తూరు శ్రీనివాస్ ఉలూరి ప్రసాద్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూపిలో దారుణ ఘటన.. బాడిపై అత్యాచారం హత్య

లక్నో,మే6: ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు.





## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న... కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

**కర్నూల్ మే 06, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి) :** కర్నూలు నగరంలోని ఎ.యం.ఆర్ కన్వెన్షన్ హాల్ మరియు కోడుమూరు నియోజకవర్గంలోని, కల్లపరి గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె చందన రెడ్డి - భరత్ కుమార్ రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియచేసారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు రూ.1,00,000/- విరాళం



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 6:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ప్రతిరోజు జరుగు శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు పెద్దాపురం గ్రామ వాస్తవ్యులు పెనుమర్తి వెంకట పద్మావతి శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు దేవస్థానం ప్రోటోకాల్ విభాగం అధికారి గణపతి చేతులకు రూ. 1,00,000/- రూపాయలు విరాళమును ఇచ్చినారు ప్రతి సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో పెనుమర్తి గోవిందరాజు పేరు మీద సైత్రం శుక్లాం త్రయోదశి రోజున భక్తులకు అన్నదానం జరిపించవలసిందిగా కోరినారు ఈ సందర్భంగా దాతలను గణపతి అభినందించారు

## బాలాజీ నగర్ లో స్పోర్ట్స్ గేమ్స్ ప్రారంభించిన గుడిపల్లి ఎస్ఐ నరసింహులు

**నల్గొండ, వజ్రభారతి, మే :** నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో బాలాజీనగర్ సర్పంచ్ మెగావత్ కిషన్ నాయక్ కోచర్స్ మౌనిక ఆధ్వర్యంలో స్పోర్ట్స్ ఆర్తోటి ఆఫ్ తెలంగాణ జిల్లా యువజన జిల్లా శాఖ నల్గొండ వేసవి ఉచిత బేస్ బాల్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులు మాజీ ఎంపీపీ తేరా సత్యంరెడ్డి గుడిపల్లిఎస్సై నరసింహగ్రామపంచాయతీ సెక్రటరీ తిరుపతమ్మ ఉప సర్పంచ్ భారతీ-హనుమంతు,మాజీ ఎంపీటీసీలు బన్సీలాల్,సంగు, వార్డ్ సభ్యులు కిషన్,రవి,రమేష్, కుమార్,యువ నాయకులు రమేష్,రామకృష్ణ,రాజు, పాల్గొనగా అనంతరం గుడిపల్లి ఎస్సై నర్సింలు. బాలాజీ నగర్ సర్పంచ్ కిషన్ నాయక్ వేసవి ఉచిత బేస్ బాల్ శిబిరం బాలాజీ నగర్ యువకులు కొత్త ఆటను సద్వినియోగం చేసుకోవాలని ఈ ఆట ద్వారా మనము సర్టిఫికెట్ కూడా పొందవచ్చని చెప్పడం జరిగింది అలాగే వేసవికాలం కాబట్టి పిల్లలను కాలువలకు, కుంటలకు, ఈత కొట్టడానికి పంపకూడదు బైక్ మోటర్లు కూడా ఇవ్వకూడదని గ్రామ నాయకులకు చెప్పడం జరిగింది.



# వైశాఖంలో వైభవంగా రామలింగేశ్వరుని సన్నిధి.. వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల ఘన అన్నదానం



**పెనుమంట్ర, వజ్రభారతి, మే 6:** పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం గ్రామంలో వైశాఖ మాసంలో మాత్రమే భక్తులకు ప్రత్యేక దర్శనం ఇచ్చే నత్తరమేశ్వర శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో పెళ్లిరోజు సందర్భంగా పీతాని వెంకట సురేష్--నాగ సాహిత్య దంపతులు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు దంపతులను ఘనంగా ఆహ్వానించి ఆశీర్వదించారు. అభిషేక అర్చకుడు సూరిబాబు ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం వైదిక మంత్రోచ్చారణల మధ్య అత్యంత శ్రద్ధగా నిర్వహించారు.

అనంతరం తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వెంకట సురేష్--నాగ సాహిత్య దంపతులు భక్తులకు అన్నదానం ఘనంగా ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అంతటా భక్తి, ఆనందోత్సాహాల నడుమ కొనసాగింది.

# టిడిపి క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన నారా లోకేష్



**పెనుమంట్ర, వజ్రభారతి, మే 6:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ మంత్రివర్యులు, నారా లోకేష్ అమరావతి క్లస్టర్ ఇంచార్జ్ లకు నిర్వహించిన, ట్రైనింగ్ ప్రోగ్రాం అనంతరం ఉండవల్లి నివాసంలో క్లస్టర్ ఇంచార్జ్ లను ఉద్దేశించి, మాట్లాడుతూ మనం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించండి అని అహంకారం వీడి సత్ప్రవర్తన మంచి మాటలతో ప్రజలు మనసులు గెలవండి అని ప్రజలే మనల్ని మళ్ళీ మళ్ళీ గెలిపిస్తారని అన్నారు. ఈ కాఫీ కబుర్లు పెనుమంట్ర మండలం నెగ్గిపూడి, సత్యవరం,ఆలమూరు గ్రామ ఇన్చార్జులు మల్లికార్జున రెడ్డి (మల్లి)మై గాపుల రాము,కడలి ఏడుకొండలు, నాయకులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్

**అన్నారం 5వ వార్డు కౌన్సిలర్ మురళి**

**ప్రారంభించిన చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**

**పటాన్చెరు, వజ్ర భారతి, మే 6. రిపోర్టర్ :జింక గణేష్ :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామం 5వ వార్డు కేసీఆర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ మురళి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్లాంటును ప్రారంభించారు. చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా కౌన్సిలర్ మురళి ఇలాంటి సేవలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కిషన్, సంజీవరెడ్డి, రాజశేఖర్, జైపాల్ రెడ్డి, రమేష్, చక్రపాణి, రాజి రెడ్డి, నాయకులు రాజు, హుస్సేన్, వెంకట్రాం రెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, నరహరి, మహేష్, పార్టీ నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చారిత్రాత్మక నిర్ణయం

**అభివృద్ధి దిశగా డబల్ ఇంజిన్ సర్కార్.**

**కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలకు వర్షం వ్యక్తం చేసిన డాక్టర్ ముళ్లపూడి రేణుక.**

**తణుకు, వజ్ర భారతి, మే 6.:** విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా: ముళ్ళపూడి రేణుక హర్షం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన హామీలను కేంద్ర ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాల కోరిక అయిన విశాఖపట్నం రైల్వే జోన్‌కు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. జూన్ 1వ తేదీ నుంచి ఈ జోన్‌కు సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభమవనున్నాయని, దీని ద్వారా ఉత్తరాంధ్ర



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటు వల్ల ప్రాంతీయ మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, కనెక్టివిటీ పెరిగి పోర్ట్ కార్యకలాపాలు, కార్గో రవాణా మరింత విస్తరించే అవకాశముందని చెప్పారు.

ఇప్పటి వరకు రైల్వే పరీక్షలు రాయడానికి భువనేశ్వర్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు మన రాష్ట్రంలోనే అవకాశాలు లభించడం వల్ల యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రాజెక్ట్ అమలులో కీలక పాత్ర పోషిస్తూ నిరంతరం ఫాలోఅప్ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అవసరమైన భూమి కేటాయింపు, సంబంధిత పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో "డబుల్ ఇంజన్ సర్కార్" ఫలితాలు ఎలా ఉంటాయో ఈ నిర్ణయం మరోసారి నిరూపించిందని డా. ముళ్ళపూడి రేణుక పేర్కొన్నారు.

# మే 7, 8 తేదీలలో రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్

**కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి**

**హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం: వజ్రభారతి, మే 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన మే 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం ఐదవ బ్లాక్‌లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు సమావేశాలు జరుగనున్నాయి. జిల్లాల అభివృద్ధి, పరిపాలనలో సమర్థత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ సమావేశం కీలకంగా నిలవనుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన నేపథ్యంలో ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన



అమలు, ప్రజలకు అందుతున్న సేవల మెరుగుదల లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడుతోంది.

**మొదటి రోజు (మే 7) ముఖ్యాంశాలు:**

స్వర్ణాంధ్ర పది సూత్రాలు అమలు పురోగతి, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ వృద్ధి, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు స్థితి, ప్రజల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పెట్టుబడులు పెట్టిన సంస్థల గ్రౌండింగ్ స్థితి, ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియ వేగవంతం, ఆర్టీజీఎస్ వ్యవస్థ పనితీరు, పలువురు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రజెంట్ చేయనున్నారు. రెండో రోజు (మే 8) ముఖ్యాంశాలు: సంజీవని కార్యక్రమం, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్ పథకాల అమలు, సంక్షేమ పథకాల సమీక్ష, రెవెన్యూ మరియు ఆదాయార్జన శాఖల పనితీరు, విద్య మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శాంతి భద్రతలపై సమీక్ష. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో సమావేశమై భద్రతా అంశాలపై చర్చించనున్నారు. ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పరిపాలనలో సమన్వయం పెరగడం, జిల్లాల అభివృద్ధికి దిశానిర్దేశం లభించడం, ప్రజా సేవల మెరుగుదలకు మార్గదర్శకాలు రూపొందించడం మైలురాయిగా నిలుస్తాయి.

**నిషేధిత భూముల జాబితా 22ఎ కేసుల పరిష్కారానికి రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి ఆధారాలతో**

# విచారణకు హాజరు కావాలి

**భీమవరం: వజ్రభారతి మే 6:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో బుధవారం పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాల భాగంగా అందిన భూ వివాదాల పరిష్కారంపై ప్రత్యేక విచారణ నిర్వహించారు. ఈ విచారణను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్వహించారు. సంబంధిత మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని కేసులను సమగ్రంగా పరిశీలించారు. నేటి విచారణలో మొత్తం 15 (22-ఏ) కేసులను పరిశీలించగా, అందులో 7 కేసులు పూర్తిగా పరిష్కరించబడ్డాయి. ఒక కేసు తిరస్కరించబడగా, మిగిలిన 7 కేసులు అవసరమైన పత్రాలు సమర్పించకపోవడంతో వచ్చే వారానికి వాయిదా వేయబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నిషేధిత భూముల జాబితాలో నమోదై ఉన్న భూములకు సంబంధించిన సమస్యలు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ



సమస్యలను పరిష్కరించడం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ సులభతరం కావడంతో పాటు, రైతులు తమ ఆర్థిక అవసరాల కోసం భూములను వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 22-ఏ కేసుల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లాలో ప్రతివారం ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. రైతులు తమ కేసులకు సంబంధించిన అన్ని పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకుని హాజరవడం ద్వారా కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# సినిమా పేరుతో 25 లక్షల మోసం

**సంగీత దర్శకుడు పలాశ్ మచ్చల్‌పై కేసు**

ముంబయి: ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసినప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷-లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

# అంధత్వ నివారణ కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలు

**ఇప్పటి వరకు 11 గ్రామాల్లో వైద్య శిబిరాలు**

**సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ విజ్ఞప్తి**

**తణుకు, వజ్రభారతి, మే 6 :** అంధత్వ నివారణ కోసం తణుకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. శిబిరాల ద్వారా గ్రామ ప్రజలకు నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేయడం జరిగుతుందన్నారు. బుధవారం



అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించగా ఇప్పటి వరకు 11 గ్రామాల్లో శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ సూచించారు.



## భీమవరంలో పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఏపిఐఐసి చైర్మన్ రామరాజు**



భీమవరం, వజ్రభారతి, మే 6 : తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పకుండా చదివించాలని, విద్యతోనే భవిష్యత్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం - చిన అమిరంలో బుధవారం పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడం, మెరుగైన వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని, ఇటువంటి ప్రీ స్కూల్స్ ద్వారా పిల్లల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయన్నారు. భీమవరం పట్టణం విద్యా వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ హెడ్ తేజస్వి, రాకేష్ వర్మ, మంతెన కనక దుర్గా ప్రసాద్ రాజు మాట్లాడుతూ నిరంతర టీచర్లు హెల్పర్స్ ఆయాల పర్యవేక్షణలో అనుభవం అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మాదారం గ్రామంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్**

**స్థానిక కౌన్సిలర్ మల్లేష్ ముదిరాజ్**

**పటాన్చె నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ మే 6 రిపోర్టర్ :జింక గణేష్**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ప్రత్యేక పర్యటన చేపట్టి గ్రామంలోని ప్రతి వీధిని సందర్శించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కుంటూ రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించారు. గ్రామస్థులు తమ ప్రాంతంలో నెలకొన్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ మల్లేష్ ముదిరాజ్ పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను అధికారులకు వివరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడిన అధికారులు వారి సమస్యల పరిష్కారంపై సానుకూల స్పందన వ్యక్తం చేశారు.

మాదారం గ్రామ అభివృద్ధికి ఈ పర్యటన కీలకంగా మారగా, గ్రామ ప్రజల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై కొత్త ఆశలు చిగురించాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మే 7న అల్లూరి వర్ధంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: వజ్రభారతి, మే 6:** భీమవరం జె.పి. రోడ్డులోని అమరవీరుడు అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద మే 7న నిర్వహించనున్న అల్లూరి 102వ వర్ధంతి వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం పరిశీలించారు. ఉద్దరాజు ఆనంద్ ఫౌండేషన్ మరియు అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సుమారు రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలు అయిన డిజిటల్ స్క్రీన్, అలంకరణ లైటింగ్, ఆకర్షణీయమైన వాటర్ ఫౌంటెన్, మినరల్ వాటర్ ప్లాంట్ వంటి సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఏర్పాటును సవివరంగా పరిశీలిస్తూ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు మరియు నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం, ముఖ్యంగా మన్యం ప్రాంత ప్రజల హక్కుల కోసం అమరవీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. అల్లూరి చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి మార్గదర్శకమని, యువత ఆయన స్ఫూర్తితో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అల్లూరి 102వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు ఉద్దరాజు విశ్వనాథరాజు, కార్యదర్శి కంతేటి వెంకట్రాజు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సభ్యులు గాదిరాజు సుబ్బరాజు, చేకూరి ఝాన్సీ లక్ష్మి, నందమూరి రాజేష్, కడలి వెంకటేశ్వరరావు, అల్లు శ్రీనివాసు, మైలబత్తుల ఐజాక్ బాబు, టివివి ప్రసాద్, సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ లో మాక్ ఎఫ్. సెట్ పై మోటివేషన్ క్లాస





**మదనపల్లి, వజ్రా భారతి, మే 6:** మదనపల్లి విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు బుధవారం ఎఫ్. సెట్ పై మోటివేషన్ క్లాస్ నిర్వహించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. డి రమణా రెడ్డి మాట్లాడుతూ కదిరి నుండి వివిధ కోచింగ్ సెంటర్స్ లో ఎఫ్ సెట్ కి ప్రేపరషన్ అవుతున్న 200 సీనియర్ ఎం పి సి విద్యార్థులు ఎఫ్. సెట్ మోటివేషన్ క్లాస్ కి హాజరు అయినారని, ఈ విద్యా సంవత్సరం నుండి విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు కార్పొరేట్ కు దీటుగా అన్ని క్లాస్ రూంలో డిజిటల్ బోర్డు ద్వారా టీచింగ్ సౌకర్యాలు, ఇన్నోవేటివ్ ఐడియాస్ ల్యాబ్ ఫెసిలిటీస్, ఉన్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయలు ను నియమించడం, ఇంకా బి.టెక్ తరువాత టాప్ లెవెల్ కంపెనీస్ లో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.మాక్ ఎఫ్. సెట్ మోటివేషన్ క్లాస్ కి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ఎడ్యుకేషనల్ మ్యాగజైన్స్ రైటర్ డిపార్ట్మెంట్ ఆఫ్ బేసిక్ సైన్సస్ అండ్ హ్యూమానిటీస్ నుండి విచ్చేసిన డా. ఎం. రెడ్డి రాము మాట్లాడుతూ విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించి 20 సంవత్సరాలు అయిందని ప్రతి సంవత్సరం మాక్ ఎఫ్. సెట్ ద్వారా అనేక మంది సబ్జెక్టు స్కిల్స్ ను పెంచుకొంటున్నారని, విద్యార్థులు ఈ మాక్ ఎఫ్. సెట్ ద్వారా ఈజీ లెర్నింగ్ మోడల్ క్వశ్చన్స్, కాన్సెప్ట్స్ ఇంకా మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ లో గల మౌలిక అంశాలు ను బాగా ప్రాక్టీస్ చేయుటకు ఈ మాక్ ఎగ్జామ్స్ ఉపయోగ పడతాయని, నెక్స్ట్ రాయబోయే ఎఫ్. సెట్ మెయిన్ ఎగ్జామ్స్ లో అందరూ మంచి ర్యాంక్స్ సాదించాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ కి మంచి పేరు తేవాలని తెలుపుతూ 2026-27 విద్యా సంవత్సరం లో బి. టెక్ విద్యార్థులకు కొత్త విధానాల ద్వారా విద్యా భోధన, ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు, హాస్టల్ వసతి, ఉన్నాయని, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేటివ్ స్కిల్స్ అప్డేట్ వర్షన్ ఆన్ లైన్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ప్రతి సెమిస్టర్ లో ఇండస్ట్రియల్ విజిట్ ఉంటుందని తెలిపారు.ఈ ప్రోగ్రాం లో ప్రిన్సిపాల్ డా. డి.రమణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, హెచ్. ఓ. డీస్ మాక్ ఎఫ్. సెట్ ముఖ్య అతిధి, ఎడ్యుకేషనల్ మ్యాగజైన్స్ రైటర్ డా. ఎం. రెడ్డి రాము, అధ్యాపకులు, ఎఫ్. సెట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్లో ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి పర్యటన

## స్థానిక సమస్యలపై అధికారులకు తక్షణ పరిష్కార ఆదేశాలు

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ మే 6 రిపోర్టర్: జింక గణేష్** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం జీహెచ్ఎంసీ డివిజన్‌లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించిన ఎమ్మెల్సీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం ద్వారా సమర్థవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి జీహెచ్ఎంసీ డివిజన్‌లో ఉదయాన్నే పర్యటిస్తూ బస్తీలలో సమస్యలను స్వయంగా పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అధికారులతో కలిసి నేరుగా సమస్యలపై స్పందించడం ద్వారా స్థానికుల్లో విశ్వాసం పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో




బొల్లారం డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, బీరంగూడ డివిజన్ అధ్యక్షులు రాజు ముదిరాజ్, బొల్లారం శ్రీధర్, నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.



# సంగారెడ్డి కందిసెంట్రల్ జైలు ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థసంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి.సౌజన్య

**సంగారెడ్డి జిల్లా మే06 (వజ్ర భారతి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి.సౌజన్య సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీ లో భాగంగా న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లు, గదులు,వంట గది,బాత్రూంలు జైలు ఆవరణ పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గుర్చి అడిగి తెలుసుకున్నారు.ఖైదీల బ్యారక్లను క్షుణ్ణంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. అదేవిధంగా వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీల కోసం నిలువచేసిన వస్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి.సౌజన్య తో పాటు ,జైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గోవుల అక్రమ రవాణాకు తావులేకుండా జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టుల నిర్వహణ

**చెక్‌పోస్టులను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,ఐపీఎస్**

**సంగారెడ్డి జిల్లా మే05(వజ్ర భారతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న చెక్ పోస్ట్ లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.. పరిశీలించారు. చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. రాష్ట్ర సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలు అనుమానాస్పద మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ప్రజలకు విజ్ఞప్తిగోవుల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు తెలియజేయాలని సూచించారు.సమాజంలో చట్టం,శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

## అకాల వర్షానికి 4గురు రైతులు మృతి



**మంచిర్యాల జిల్లా మే 06 (వజ్ర భారతి న్యూస్):** అకాల వర్షాల నుండి పంటను కాపాడేందుకు నలుగురు రైతులు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఘటన మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలంలో చోటుచేసుకుంది, మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల నుండి కొత్తూరు, గంపలపల్లి గ్రామాల్లోని కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు వెళ్లిన 04 గురు రైతులు భారీ ఈదురు గాలులకు కల్లాల సమీపంలో ఉన్న గోడ కూలి మృతి చెందారు.మృతి చెందిన రైతులు గండరపు వెంకటేష్(24), తనుగుల అభిరామ్(22), నిల్కి లచ్చన్న(55), తనుగుల నాగరాజు(50)గా గుర్తింపు. మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పంట కొనుగోళ్లలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి కారణంగానే నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని తోటి రైతుల ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది, నలుగురి రైతు కుటుంబాలను ప్రభుత్వమే అన్ని రకాలుగా ఆదుకోవాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు బెయిల్ మంజూరు

**కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ ఇంటి వద్ద దాడి చేశారనే కేసు**

**2024లో నమోదైన పాత కేసు**

**బెయిల్ మంజూరు చేసిన మేడ్చల్ కోర్టు**

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.

# రొయ్యపల్లి రైతుల కష్టాలకు అండగా నిలవాలి





**వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్**

**గ్రామ సర్పంచ్ అంతారం పోష గౌడ్**

**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ మే 6 :** మెదక్ జిల్లా నరసాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలం రొయ్యపల్లి గ్రామంలో రైతులు ఈ ఏడాది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైతులు తమ పంటను గ్రామంలోనే సులభంగా విక్రయించుకునే అవకాశం కలిగేది. దీంతో రవాణా ఖర్చులు తగ్గి, సమయానికి ధాన్యం అమ్మకం జరిగి రైతులకు ఎంతో ఉపశమనం లభించేది.అయితే ఈ సంవత్సరం అనూహ్యంగా గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో కుప్పలుగా నిల్వ ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుండగా, అదనపు రవాణా ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వర్షాలు పడితే ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు పండించిన పంటకు సరైన సమయంలో మద్దతు ధర లభించకపోతే ఆర్థికంగా తీవ్ర నష్టపోవాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రభుత్వమే రైతులకు అండగా నిలిచి గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక సర్పంచ్ పోచ గౌడ్ నాయకత్వంలో గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రొయ్యపల్లి గ్రామంలో తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పునరుద్ధరించి రైతులకు మేలు చేయాలని కోరారు.

గ్రామంలోని రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలంటే ధాన్యం కొనుగోలు ప్రక్రియను సకాలంలో నిర్వహించాలని, రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని వారు స్పష్టం చేస్తున్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే రొయ్యపల్లి రైతుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# బొల్లారం పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం

**గ్లోకెన్ కంపెనీలో పేలుడు మంటలతో కలకలం**

**స్టంప్ పేలుడుతో ఒక్కసారిగా చెలరేగిన వంటలు**

**పేలుడు దాటికి కార్మికుల్లో భయాందోళనలు**

**బొల్లారం పరిశ్రమలో అగ్నిప్రమాదం ప్రాణా నష్టం లేకపోవడంతో ఊరట**



**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ మేం 6 రిపోర్టర్ :జింక గణేష్ :** బొల్లారం పారిశ్రామికవాడలో బుధవారం గ్లోకెన్ కంపెనీలో జరిగిన ఆకస్మిక అగ్నిప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కంపెనీ ఆవరణలోని స్టంప్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ శబ్దంతో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం సంభవించిన వెంటనే కంపెనీ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.పేలుడు ధాటికి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడంతో మంటలు ఇతర విభాగాలకు వ్యాపించకుండా అడ్డుకున్నారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కంపెనీలో ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించడంలో లోపాలున్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనతో బొల్లారం పారిశ్రామికవాడలో పరిశ్రమల భద్రతపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తరచూ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో కార్మికుల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# భార్య వివాహేతర సంబంధం.. కిరాతకంగా హత్య చేసిన భర్త!

కృష్ణా జిల్లా: భార్య మరొకరితో సహజీవనం చేస్తోందని తెలుసుకుని ఆమెను అతి కిరాతకంగా ఇనుప రాడ్డుతో మోది హతమార్చిన ఘటనలో నిందితులను అదుపులోకి తీసుకున్నామని గుడివాడ డీఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ నిందితుల వివరాలను వెల్లడించారు. దిమ్మిటి ప్రసన్నకుమారి(30) తన భర్త మురళీ కృష్ణతో వివాదాల కారణంగా భర్తను వదిలేసి మరో వ్యక్తితో పామర్రులో సహజీవనం చేస్తోంది. తనతో కాపురం చేయకుండా కుటుంబ పరువు తీస్తున్నట్లుగా భావించిన మురళీకృష్ణ తన అన్నదమ్ములను వెంట బెట్టుకుని ఈనెల 4వ తేదీ ఉదయం రెండు బైక్‌లపై పామర్రు వచ్చాడు. ప్రసన్నకుమారి ఉంటున్న ఇంటికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టి ఆమెను ఇనుప రాడ్డుతో మోది చంపాడు. అనంతరం నిందితులు అక్కడ నుంచి పారిపోతూ దుస్తులు, ఆమెను చంపడానికి ఉపయోగించిన ఇనుపరాడ్డును గుడివాడ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పొదలలో పడవేసి వెళ్లి పోయారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి గోళ్ల రాజారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మీప్రసన్న కుమారిని తన అల్లుడు మురళీ కృష్ణ, అన్నయ్య రాంబాబు, మరో తమ్ముడు నాగేశ్వరరావు అలియాస్ చంటి తన అన్నయ్య రాంబాబు కుమారుడు మైనర్ అయిన మరో వ్యక్తితో కలిసి తన కుమార్తెను ఇనుప రాడ్డుతో కొట్టి చంపినట్లుగా ఆ రిపోర్టులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి పామర్రు ఇన్‌ఛార్జి గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్ కొంది మంది సాక్షులను విచారించగా తదుపరి పామర్రు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ నాగ ప్రసాద్ విచారణను కొనసాగిస్తూ మరి కొందరు సాక్షులను విచారించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో పామర్రు నుంచి గుడివాడ వెళ్లే రోడ్డులో కొత్తూరు దాటిన తర్వాత కొడాలి రామేశ్వరరావు మునగతోట పక్కన నిందితులు వారు దాచిన ఇనుప రాడ్డు బట్టలు వెతుకుతుండగా, పామర్రు సీఐ సీహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ కె.శ్రీనివాస్ సిబ్బందితో వెళ్లి నిందితులను పట్టుకున్నారు. ఇనుపరాడ్డు, దుస్తులు, వారు వాడిన ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులను తదుపరి విచారణ కోసం కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిందితులపై రౌడీ షీట్ తెరుస్తామని డీఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పామర్రు సీఐ, ఎస్ఐలను

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు: కవిత

**కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత**

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ**

విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు.

# నెలసరి సమయంలో మొటిమలు వస్తున్నాయా



నెలసరి సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల ముఖంపై మొటిమలు రావడం మహిళలకు సర్వసాధారణమైన సమస్య. ఈ నొప్పి కలిగించే మొటిమలను తగ్గించుకోవడానికి ఖరీదైన క్రీములు అవసరం లేదు. చర్మవ్యాధి నిపుణులు మొటిమల్ని నియంత్రించడానికి సున్నితమైన క్లెన్సింగ్, నాన్-కొమెడోజెనిక్ మాయిశ్చరైజర్లు, సాలిసిలిక్ యాసిడ్ లేదా బెంజోయిల్ పెరాక్సైడ్ వంటి పదార్థాలు కలిగిన ఉత్పత్తుల్ని వాడే స్థిరమైన చర్మ సంరక్షణ దినచర్యను పాటించాలని సూచిస్తున్నారు. చాలామంది మహిళలు ఎదుర్కొనే అతిపెద్ద సమస్యల్లో నెలసరి సమయంలో వచ్చే మొటిమలు ఒకటి. నెలసరి తేదీలకు కొన్ని రోజుల ముందు నుంచి ముఖంపై, ముఖ్యంగా దవడ భాగంలో మొటిమలు రావడం సర్వసాధారణం. పీరియడ్స్ సమయంలో జరిగే హార్మోన్ల మార్పులు మొటిమలు రావడానికి గల అత్యంత సాధారణ కారణాల్లో ఒకటి. అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ వారి సమాచారం ప్రకారం ఋతుస్రావానికి ముందు ఆండ్రోజెన్ హార్మోన్ అధికంగా విడుదల కావడం వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెను ఉత్పత్తి చేస్తాయి. ఇది చర్మ రంధ్రాల్ని మూసివేసి మొటిమలకు కారణం కావచ్చు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ద్వారా అందుబాటులో ఉన్న పరిశోధన ప్రకారం, ఋతుచక్రంలోని ల్యూటియల్ దశలో హార్మోన్ల హెచ్చుతగ్గులు చర్మంలో సెబమ్ ఉత్పత్తిని, వాపును పెంచుతాయి. దీనివల్ల ఋతుస్రావానికి ముందు లేదా ఆ సమయంలో మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది. ఈ సమస్యకు పరిష్కార మార్గాల్ని నిపుణులు సూచించారు. కొన్ని చిన్నపాటి జీవనశైలి మార్పులతో ఈ మొటిమలను నియంత్రించవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**హార్మోన్ల మార్పులే ప్రధాన కారణం**

నెలసరి సమయంలో శరీరంలో జరిగే హార్మోన్ల హెచ్చుతగ్గులు చర్మంపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఈ సమయంలో ఈస్ట్రోజన్, ప్రజెస్టిరాన్ హార్మోన్ల స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. అదే సమయంలో టెస్టోస్టిరాన్ హార్మోన్ల ప్రభావం పెరుగుతుంది. ఈ హార్మోన్ మార్పుల వల్ల చర్మ గ్రంథులు ఎక్కువ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తాయి. చర్మంలో సీబమ్ శాతం పెరగడం వల్ల సమస్య మొదలవుతుంది. ఈ ఆయిల్ చర్మంపై ఉండే చనిపోయిన కణాలతో కలిసిపోయి చర్మ రంధ్రాలను మూసివేస్తుంది.

**ఒత్తిడి, ఆహారపు అలవాట్ల ప్రభావం**

హార్మోన్లతో పాటు జీవనశైలి కూడా మొటిమల తీవ్రతను పెంచుతుంది. విపరీతమైన ఒత్తిడి, ఎక్కువ చక్కెర పదార్థాలు తీసుకోవడం, నిద్రలేమి వల్ల శరీరంలో కార్టిసాల్ అనే హార్మోన్ పెరుగుతుందని నిపుణులు తెలిపారు. ఇది శరీరంలో మంటను పెంచి, మొటిమల తీవ్రతను రెట్టింపు చేస్తుంది. హార్మోన్ల అసమతుల్యతతో పాటు ఈ చెడు అలవాట్లు తోడైతే చర్మ ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. కాబట్టి ఈ సమయంలో ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరం.

**వీటిని తింటే మొటిమలు తగ్గుతాయి**

మొటిమలను నివారించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి తగినంత తేమ అవసరం. కాబట్టి రోజూ కనీసం మూడు లీటర్ల నీటిని తాగడం తప్పనిసరి. నీరు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి, చర్మంపై ఆయిల్ ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తుంది. ఆహారంలో పసుపు పాలు చేర్చుకోవడం ద్వారా చర్మంపై మంట తగ్గుతుంది. అంతేకాకుండా వాల్‌నట్స్, ఫ్లాక్స్ సీడ్స్ వంటి వాటిని తీసుకోవడం ఎంతో మంచిది. ఇవి చర్మానికి అవసరమైన మంచి కొవ్వులను అందిస్తాయి. జింక్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకుంటే మొటిమలు తగ్గుముఖం పడతాయి.

**ఏం తినకూడదు?**

ఏ ఆహార పదార్థాలు మొటిమలను పెంచుతాయో తెలుసుకోవడం ముఖ్యం. నెలసరి సమయంలో పాల పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. పాలలోని కొన్ని అంశాలు చర్మంపై మొటిమలను ప్రేరేపిస్తాయి. అలాగే చక్కెర ఎక్కువగా ఉండే మిఠాయిలు, స్వీట్లు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను పూర్తిగా మానేయాలి. చక్కెర పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, హార్మోన్ల అసమతుల్యతను మరింత తీవ్రతరం చేస్తాయి. ఈ చిన్న మార్పులు చర్మ ఆరోగ్యంలో పెద్ద తేడాను తీసుకువస్తాయి. చర్మంపై ఉండే అదనపు ఆయిల్‌ను తొలగించడానికి తేలికపాటి సబ్బులు లేదా ఫేస్ వాష్ ఉపయోగించి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు రెండుసార్లు కడుక్కోవడం సరిపోతుంది. అలా అని అతిగా ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మం మరింత పొడిగా మారి ఎక్కువ ఆయిల్ ఉత్పత్తికి దారితీస్తుంది. వీటితో పాటు తగినంత నిద్ర అవసరం. నిద్రలేమి ఒత్తిడిని పెంచి మొటిమలకు కారణమవుతుంది. కాబట్టి రోజుకు ఏడు నుండి ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. ఈ చిట్కాలు పాటిస్తూ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కిచెన్ సింక్ క్లీనింగ్ , ఈగలు తరిమికొట్టడం

వంటగది పనులు చూడటానికి ఈజీగా ఉండొచ్చు. కానీ చేసే వారికి తెలుస్తుంది ఆ కష్టం. వంటగదిలో మన అమ్మ లేదా భార్యలు ఎంతో కష్టపడుతుంటారు. వంట చేసేటప్పుడు లేదా పాత్రలు క్లీన్ చేసేటప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు ఎదురవుతుంటారు. వీటి వల్ల పని ఇంకా ఆలస్యం అవుతుంది. అయితే, ఇలాంటి వారి కోసం డిజిటల్ క్రియేటల్ చటోరి చట్నా కొన్ని చిట్కాల్ని షేర్ చేశారు. ఆ చిట్కాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. ఇంట్లో హౌస్‌వైఫ్స్ అంటే గృహిణులు ఎక్కువ సమయం వంటగదిలోనే గడుపుతారు. వంట చేయడం, పాత్రల్ని క్లీన్ చేయడం ఇలా వివిధ రకాల పనుల్ని చేస్తూ సమయం గడుపుతుంటారు. చాలా వంటగది పనులకు సమయం పడుతుంది. కొన్ని కొన్ని పనులు చేయడం సవాల్‌గా ఉంటుంది. వంటగదిలో పనులు చేసేటప్పుడు చాలా చిన్న సమస్యలు తలెత్తుతుంటాయి. కొన్నిసార్లు పనిభారం అధికంగా మారవచ్చు. అలాంటి పరిస్థితుల్లో కొన్ని చిట్కాలు చాలా సాయపడతాయి. కొన్ని వంటింటి చిట్కాలు మీ పనిభారాన్ని తగ్గించగలవు.

**కిచెన్ సింక్ బేకింగ్ సోడాతో క్లీన్ చేయడం**

?వంటగదిలో కిచెన్ సింక్‌ని చాలా క్లీన్‌గా ఉంచుకోవాలి. ఎందుకంటే కిచెన్ సింక్‌లోనే మనం మురికి పాత్రల్ని ఎక్కువగా వేస్తుంటాం. దీంతో కిచెన్ సింక్‌లు తరుచుగా మురికిగా మారుతుంటాయి. అంతేకాకుండా ఈ సింక్స్ మూసుకుపోతాయి. ఇలాంటి సమయంలో మీకు బేకింగ్ సోడా సాయపడుతుందని చటోరి చట్నా చెబుతున్నారు. ఇందుకోసం సింక్‌లో కొద్దిగా బేకింగ్ సోడా చల్లుకోవాలి. దానిలో కొంత భాగం డ్రెయిన్ పైపులోకి వెళ్లే విధంగా చల్లుకోవాలి. ఆ తర్వాత దానిపైన వెనిగర్ పోసి కొంత సమయం అలాగే ఉంచండి. ఇలా చేయడం వల్ల కిచెన్ సింక్‌తో పాటు డ్రెయిన్ కొద్ది సమయంలో పూర్తిగా క్లీన్ అవుతుంది.

**ఇలా చేస్తే రోటీల్ని ఒక వారం పాటు నిల్వ చేయవచ్చు**

ఇంట్లో చపాతీలు లేదా రొట్టెలు చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని. మొదట పిండి కలుపుకోవాలి. ఆ తర్వాత పిండి పిసుక్కొని రొట్టెలు ఒత్తుకోవాలి. ఆ తర్వాత చపాతీల్ని కాల్చుకోవాలి. ప్రతి రోజూ చపాతీలు చేయడం కష్టమనుకునేవారికి ఈ చిట్కా బాగా పనికొస్తుంది. పిండిలో పాలు కలిపి రొట్టెల్ని నొక్కుకోండి. ఆ తర్వాత ప్రతి రొట్టెను మరి ఎక్కువగా కాల్చకుండా లైట్‌గా కాల్చుకోండి. ఆ తర్వాత ప్రతి రోటీని ఒక



చిన్న బేకింగ్ పేపర్‌తో లైన్ చేసి జిప్‌లాక్ బ్యాగ్‌లో స్టోర్ చేయండి. ఇలా చేయడం వల్ల మీరు చపాతీలు లేదా రొట్టెల్ని ఒక వారం పాటు ఫ్రీజర్‌లో నిల్వ చేయవచ్చు. మీరు చపాతీలు తినాలనిపించినప్పుడు వాటిని బయటకు తీసి కాల్చి తినండి. చాలా మంది ఇళ్లల్లో అప్పుడప్పుడూ కేక్ తయారు చేసుకుంటారు. కేక్ తయారు చేసేటప్పుడు డ్రై ఫ్రూట్స్ లేదా బెర్రీలు వాడుతుంటారు. అయితే ఈ డ్రై ఫ్రూట్స్, బెర్రీలు కేక్ అడుగుకి వెళ్లిపోతాయి. పైన కనబడవు. మీకు పైకి ఇవి నీట్‌గా కనబడాలనుకుంటే డ్రైఫ్రూట్స్‌పై గోధుమ పిండి లేదా మైదా పిండి వేసి బాగా మిక్స్ చేయండి. ఆ తర్వాత కేక్ పిండిలో యాడ్ చేయండి. ఇలా చేయడం వల్ల కేక్ బేకింగ్ చేసిన తర్వాత అవి పై భాగంలో నీట్‌గా కనిపిస్తాయి. దీంతో, కేక్ అందంగా కనిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మిక్సీ బ్లేడ్ జామ్ అవుతుంటుంది. దీంతో పని చేయడం కొంచెం కష్టమవుతుంది. అయితే, ఇలాంటి సమయంలో ఫాలో అవ్వాల్సిన ఓ చిట్కా గురించి చటోరి చెట్నా చెప్పారు. ఇందుకోసం ముందుగా మిక్సీ కింది బ్లేడ్ చుట్టూ కొద్దిగా వాసెలిన్ అప్లై చేయండి. ఆ తర్వాత లోపలి బ్లేడ్‌కి కొద్దిగా నూనె రాయండి. ఇప్పుడు మిక్సీ జార్‌లో కొంచెం గోరువెచ్చని నీరు పోసి మిక్సర్ నడపండి. ఆ తర్వాత మిక్సీ బాగానే రన్ అవ్వడం మీరు గమనించవచ్చు. మీరు ఇంట్లో గమినించే ఉంటారు. పండ్ల చుట్టూ కొన్ని ఈగలు గుంపులుగా తిరుగుతుంటాయి. వీటిని ఫ్రూట్ ఫ్లైస్ అంటారు.

# ప్రెగ్నెన్సీ సమయంలో మొబైల్ ఫోన్ ఎలా వాడాలి?



ఈ రోజుల్లో టెక్నాలజీ మన జీవితంలో ఒక భాగమైంది. చాలా మంది ఫోన్ వాడకుండా ఉండలేకపోతున్నారు. ఇక, ప్రెగ్నెన్సీ సమయంలో మొబైల్ ఫోన్ వాడొచ్చా లేదా అన్న అనుమానం చాలా మందికి ఉంటుంది. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. తినే ఆహారం దగ్గర నుంచి వాడే ఫోన్ వరకు చాలా జాగ్రత్తలు పాటించాలి. అయితే, ప్రెగ్నెన్సీ సమయంలో పూర్తిగా ఫోన్ మానేయాల్సిన పనిలేదని డాక్టర్ ఎస్. పల్లవి. కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ ఒ ప్రసూతి వైద్యులు తెలిపారు. అయితే, వాడే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. ప్రెగ్నెన్సీ సమయంలో ఫోన్ ఎలా వాడాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం. ప్రెగ్నెన్సీ అనేది మహిళలకు ఒక అందమైన దశ. ఈ సమయంలో మహిళలు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడతారు. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భధారణ సమయంలో మొబైల్ ఫోన్ వాడకం గురించి చాలా మంది గర్భిణీ స్త్రీలకు ఉండే సందేహమే. ప్రస్తుత శాస్త్రీయ ఆధారాల ప్రకారం, మొబైల్ ఫోన్ వాడకం వల్ల పుట్టబోయే బిడ్డకు హాని జరుగుతుందని చెప్పడానికి ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేవని డాక్టర్ ఎస్. పల్లవి. కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ ఒ ప్రసూతి వైద్యులు, అంకురా హాస్పిటల్ తెలిపారు. అయితే, కొన్ని జాగ్రత్తలు పాటించడం ఎప్పుడూ మంచిదే. అవి ఏంటి, మొబైల్ ఎలా వాడాలి అన్న పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. అందుకే తినే ఆహారం నుంచి ప్రతి ఒక్క విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రెగ్నెన్సీ సమయంలో స్మార్ట్ ఫోన్ లేదా మొబైల్ వాడకం గురించి చాలా మంది మహిళలకు సందేహాలు ఉంటాయి. పుట్టబోయే బిడ్డకు ఏమైనా జరుగుతుందా అని ఆందోళన చెందుతుంటారు.

**నిద్ర నాణ్యత ముఖ్యం**

మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్ నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. బ్లూ లైట్ నిద్ర సైకిల్ నియంత్రించే హార్మోన్ అయిన మెలోటినిన్‌ని కంట్రోల్ చేస్తుంది. దీంతో, నిద్ర సైకిల్ దెబ్బతింటుంది.

రాత్రి పడుకునే ముందు ఫోన్ వాడటం వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. గర్భిణీలకు సరైన నిద్ర చాలా అవసరం. పడుకునే కనీసం ఒక గంట ముందు ఫోన్‌ను పక్కన పెట్టడం మంచి అలవాటు. అంతేకాకుండా లైట్స్ ఆఫ్ చేసి ఫోన్ చూడకండి.

**ఫోన్ విషయంలో కొన్ని ముఖ్యమైన సూచనలు**

విషయం తీసుకోవాల్సిన జాగ్రత్త. కాల్స్ వీలైనంత వరకు చిన్న మాట్లాడండి. హెడ్ సెట్ లేదా స్పీకర్ ఉపయోగించండి. సిగ్నల్ సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు ఫోన్ వాడకండి. సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు రేడియేషన్ కొంచెం ఎక్కువగా ఉంటుంది. రాత్రి సమయం నైట్ మోడ్ ఆన్ చేయండి. స్క్రీన్ లైటింగ్ తగ్గించండి. రాత్రి పడుకునే గంట ముందు ఫోన్‌ను దూరం పెట్టండి. విశ్రాంతి ఫోన్ కంటే కూడా నడక, మంచి పుస్తకాలు చదవడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వండి.

# తినే పనీర్ కల్తీదా లేదా స్వచ్ఛమైనదా?



వంటగదిలో అమృతప్రాయంగా భావించే పన్నీర్.. అవకాశవాదుల దురాశకు బలవుతూ కల్తీ కోరల్లో చిక్కుకుని తన స్వచ్ఛతను కోల్పోతోంది. ప్రాణాంతకమైన కెమికల్స్ వినియోగంతో ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. మార్కెట్ ఆర్టిఫిషియల్ పనీర్ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. దీనికి అప్రమత్తతే పరిష్కారం. ఈ నేపథ్యంలో కల్తీ పన్నీర్ వల్ల కలిగే నష్టాలు ఏంటి? ఇంట్లోనే ఈ కల్తీ పనీర్‌ను ఎలా గుర్తించాలి? భద్రతా ప్రమాణాలు ఏంటి? వంటి విషయాల గురించి తెలుసుకుందాం.. ప్రస్తుతం భారతీయ వంటకాల్లో పన్నీర్ ప్రధాన భాగమైపోయింది. పన్నీర్ అధిక ప్రోటీన్ కలిగి ఉండటమే కాకుండా అన్నీ రకాల వంటకాల్లో ఇట్టే ఇమిడిపోగల గుణం వల్ల పన్నీర్ ప్రస్తుతం ప్రతి ఇంట్లో భాగమైపోయింది. అయితే పాల ఉత్పత్తుల్లో కల్తీ పద్ధతులు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారుల్లో, నియంత్రణ సంస్థల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో కల్తీ పనీర్ ఒకటి. ఈ కల్తీ పనీర్ చూడటానికి ఒరిజినల్ పనీర్ లాగానే ఉన్నా నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో చాలా దారుణంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆహార భద్రత సంస్థ ఖీూూ× నిర్దేశించిన మార్గదర్శకాలు ఏంటి? ఇంట్లోనే సులభంగా కల్తీ పన్నీర్‌ను ఎలా గుర్తించాలి? వంటి విషయాలను తెలుసుకుందాం..

**కల్తీ పనీర్‌లో ఏం కలుపుతారంటే?**

ఒరిజినల్ పనీర్‌లా ఉండటం కోసం తక్కువ నాణ్యత గల పదార్థాలు, పాలు ఇతర వస్తువులతో కృత్రిమ పనీర్ తయారు చేస్తారు. బరువు కోసం స్టార్చ్ కలుపుతారు. దీంతో పోషక విలువలు తగ్గిపోతాయి. ఇక యూరియా, డిటర్జంట్ నీళ్లలో కలిపి ఈ మిశ్రమాన్ని తయారు చేస్తారు. ఇది అత్యంత ప్రమాదకరం.

**పనీర్ స్వచ్ఛమైనదని ఎలా చెప్పొచ్చు?**

తాజా పాలను బాగా వేడిచేసి నిమ్మరసం లేదా వెనిగర్ కలిపి విరగ్గొట్టే సాధారణ, సంప్రదాయ పద్ధతి ద్వారా స్వచ్ఛమైన పనీర్ తయారు చేస్తారు. ఈ స్వచ్ఛమైన పనీర్‌లో ఎలాంటి సింథటిక్, పాలేతర పదార్థాలు ఉండవు. ఇందులో ప్రొటీన్, కాల్షియం, శరీరానికి అవసరమయ్యే మంచి కొవ్వులు సమృద్ధిగా ఉంటాయి. అయితే ఖీూూ× మార్గదర్శకాలను పాటించడం వల్ల పనీర్ నాణ్యత, భద్రతకు హామీ ఉంటుంది.

# రాగి దోశ ఇంట్లో సింపుల్‌గా ఎలా

మన తాత ముత్తాతలు రాగులు తినే బతికారు. కాల్షియం, ఐరన్, ఫైబర్ పుష్కలంగా ఉండే రాగులు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే రాగులు అంటే చాలా మందికి గుర్తొచ్చేది రాగి సంగటి, రాగి జావ. కానీ రాగులతో రాగి సంగటి, రాగి జావ మాత్రమే కాదు. రాగి పిండితో చేసుకునే దోశలు కూడా టేస్ట్‌గా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఎక్కువ ప్రాసెస్ లేకుండా సింపుల్‌గా చేసుకునే అల్పాహారంలో ఇది కూడా ఒకటి. ఉదయం బ్రేక్?ఫాస్ట్ రెసిపీల్లో ఎక్కువ మంది ఇష్టపడే వాటిల్లో దోశ నెంబర్ వన్ స్థానంలో ఉంటుంది. అయితే సాధారణంగా మనం ప్లెయిన్ దోశ, మసాలా దోశ, రవ్వ దోశ, ఆనియన్ దోశ వంటివి ఎక్కువగా చేసుకుంటూ ఉంటాం. అయితే సాధారణంగా దోశ ప్రిపేర్ చేసుకోవాలి అనుకుంటే ముందు రోజే బియ్యం, పప్పులు నానబెట్టడం, వాటిని రుబ్బుకోవడం, పిండిని పులియబెట్టడం వంటి ప్రాసెస్ ఉంటుంది. ఇదంతా కాస్త శ్రమ, టైమ్‌తో కూడుకున్న పని. అయితే అలాంటి పనులేవీ లేకుండా అప్పటికప్పుడు ఇన్‌స్టెంట్‌గా ప్రిపేర్ చేసుకునే అద్దిరిపోయే బ్రేక్?ఫాస్ట్ రెసిపీ ఉంది. అదేమిటంటే.. రాగిపిండితో తయారు చేసే సూపర్ టేస్టీ ఇన్‌స్టెంట్ రాగి దోశలు. ఇవి మాంచి రుచికరంగా, క్రిస్పీగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యానికి హానికరమైన బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్ వంటివి వేయకుండానే ఈ రాగి దోశల పర్ఫెక్ట్?గా వస్తాయి. అనుభవం లేని వాళ్లు కూడా అప్పటికప్పుడు చాలా సింపుల్?గా ఈ రాగి దోశలు వేసుకోవచ్చు. మరెందుకాలస్యం సింపుల్ అండ్ టేస్టీ రాగి దోశలు ఎలా ప్రిపేర్ చేసుకోవాలి? అందుకు కావాల్సిన పదార్థాలు ఏంటి? ఈ దోశల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి? వంటి విషయాలు తెలుసుకుందాం



Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P., Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU